ఎవరూ? రాముడేనా? ఎక్కడనుంచేంటి? అడిగాడు ఆప్యాయంగా గంగయ్య.

జైలు నుంచి అన్నాడు తాపీగా రాముడు.

ఉలిక్కిపడ్డాడు గంగయ్య. అయినా రాముడేమిటో, ఎలా ప్రవర్తిస్తాడో చదువుకునే రోజులలో అయిదారేళ్ళు చూసాడు. గనుక జోకులాంటిదేదో వేసాడనుకొని ఏమిటే! నేను చాలాకాలానికి నువ్వు కనిపించావని ఆప్యాయతతో పలక్కరించబోతే అదేం సమాధానం? 'జైలునుంచి' అని హాస్యాలాడడానికి వేరెవ్వరూ దొరకలేదా ఏంటే! అన్నాడు.

'నిజం గంగన్నా! నీతోడు. జైల్లోనే ఉన్నా మూడేళ్ళ నుంచీ... పొద్దుటే వదిలేసాడు. బండెక్కి ఈడ దిగిన.

'ఎందుకూ' అన్నాడు ఆత్రుతగా.

'చెప్త పద' అని నడిచాడు.

గంగయ్యా రాముడూ రోడ్డెక్కారు. నడుస్తున్నారు ... ఊరు దాపులో కొస్తూంది. ఇంతలో రాముడు 'ఇదిగో' గంగన్నా కరణపాయన మామిడితోపు గుర్తుం దాదె? అనడిగాడు.

'ఆ...!'

'ఇప్పుడూ గట్లనే గుబురుగా కాయలు ప్రతి సాలుకీ కాస్తనే ఉందంటావా?' రంగమ్మగారి కోయలలో ఎవరో వస్తే పాడు పడిందన్నారు?

'ఆ...!' నిజమే!

ఆ తెరపలో బల్లంగొణె ఆడి... చెట్ల నీడన ఎంత ఆరావ్‌గ గడిపినం.

ఎంత సంతోషంతో నవ్వుతూ కేరింతలు కొడుతూ, గేలిచేస్తూ పరుగెత్తుతూ దుముకుతూ తంతూ తన్నులు తింటూ, తిరిగాం? ఆ రోజులు ఎంత బావున్నయో? గది తలుచుకుంటనే మనసంతా ఎంత ఇదవుతదనుకున్నవ్? నాజ్ఞ్యాపకం చేసుకొని ఏడ పరేషానవుతమే? ఇప్పుడేమో పెద్ద అడవిలో ఉన్నట్లుంటిమి. ఈడ పులులుండవు. మనుషులలోనే పులుల్లాంటోళ్ళుంటారు. గుంటనక్కలుండవు. అలాంటి జిత్తులమారి వెధవలున్నారు. తోడేళ్ళలాంటి వాళ్ళూ మనమట్టూ ఉన్నారు. పాములూ ఉన్నయ్యి. ఉండి మామూలుగానే పలకరిస్తుంటాయి. ఆకలయినపుడు విచక్షణమానుకొని మన్నే భోంచేస్తయ్! కొర్దిగ కూడా ముందూ ఎనకా చూడవు. అమ్మతోడే నే జూస్తినిగద. అనలప్పటి తరీఖాయే కాదు అని ఆగాడు కల్లోకి వెళ్తూ.

ఆ...! గదే... ఆ తరీఖులోనే... నమ్మి... ఇలాగయిపోయి జైల్లబడ్డ' అన్నాడు రాముడు.

'గట్లయితే... అసలు జరిగిందేంటో చెప్పాల్సిందే నా?' అన్నాడు వినేందుకు సిద్ధపడుతూ.

'చెప్త... అని... అడుగులు వేసాడు క్రిందకు చూస్తూ'

దోవ గతుకులుగా ఉంది. ఆచితూచి అడుగేయాల్సి వస్తూంది. స్వతంత్రం వచ్చి ఎన్నేళ్ళయినా ఎన్ని రకాల ప్రజాసేవకులు రకరకాల అబద్దాలు చెప్పి అధికారం వెలగబెట్టినా ఈ రోడ్లూ ఈ మనుషులూ.. ఎప్పటిలాగే ఉన్నారు. వీరి మార్పుకోసం కాగితాలపైన చాలా చాలా వ్రాసారు. చాలాసార్లు మైకులు విరిగేలా వీరావేశంతో అరుచుకున్నారు. చొక్కాలు చింపుకొన్నారు. 'అహో! అనిపించేలా నటించేసారు ఎన్టీవోడిలా... కానీ... ఎక్కడికీ పాతగొంగడి మాత్రం జరగలేదు. పైగా వాడకంలోనే ఉంది గనుక ఇంకా చిరుగుల మయమైపోయింది. 'ఇదేందిరా ఇల్లాగయిందని ఎవడైనా అడిగితే' ఇది నీ మూలననే జరిగింది అంటే నువ్వే దీనికి కారణం అని ఎవడి సొదతో వాడు మన్ని నమ్మించే ప్రయత్నంలో తిరిగి మైకులందుకుంటారు తప్ప గొంగడి గురించి చచ్చినా ఆలోచించరు. అంతటి గొప్ప త్రాష్టులకే మనం ఎన్నిసార్లయినా అధికారం ఇస్తున్నాం. అదెందుకంటే అసలు రాజకీయాలలోకి ప్రవేశించిన వారిలో 97 శాతం

వాదరొడీలూ, రికాగా వుండే సోంబేరీలూ మాత్రమే. డ్రస్సులు మార్చి... వచ్చి... పార్టీల క్రిందచేరి మోసం చేస్తున్నారు. పాతవాడితో విసిగి కొత్త వెధవను చూద్దామనుకుంటున్నారు. జనం ఈ వెధవలలోని ఎవరో ఒకరు తప్ప ప్రత్యామ్నాయంగా 'ఈ దేశం నాది ఈ జాతి నాది' దీన్ని బాగుచేయాలి అనే వాళ్ళు ఎవరూ రావడం లేదు. పాత కాలం నుంచీ పాతుకొని ఉన్న వెధవల్ని చూసి వాళ్ళు చేస్తున్నదే రాజకీయం అనుకొని ఇది మురుక్కాలువ... దీంట్లోకి తెల్సి మనం అడుగుపెట్టడం ఎందుకు అనే భావన వార్లి ఏడంగా

ఉంచుతుంది. వారు దేశాన్ని గురించి పట్టించుకున్న దాకా ఇది మనకు తప్పదు. శాపగ్రస్తులలా బ్రతకాల్సిందే... అన్నాడు ఆవేశంగా.

'జాగ్రత్త! చూసి నడువు ఎదుర్రాళ్ళు తగుల్తాయి' అన్నాడు గంగయ్య.

'అలాగే' అని మన పటేలు లేదే! ఆడి ఇద్దరి పెళ్ళాలూ.. ఒకటి కిర్సనాయిలు పోసుకొని... ఒకటి ఉరేసుకొని పోయారు గదా! ఆ తరువాత కూడా చానా మంది ఆడికి 'పిల్లనిస్తాం' అని వచ్చారు 'ఏందిరా ఇదీ?' ఆళ్ళిద్దరూ ఎందుకు చచ్చారో ఆలోచించే పిల్లనిస్తామంటున్నారా? అని ఎవరైనా అంటే బోలెడాస్తి ఉంది పైగా పటేలు! వయసు పోలేదు: ఇంకేం కావాల అన్నారు క్యూలో నిల్చుని.

ఓర్నాయనో ఈ జబ్బుకు మందులేదు. ఎందరాడపిల్లలయినా ఇలా బలిపెట్టాల్సిందే తప్ప ఏందిది? అని అడిగే తంతులేదని తలబాదుకొని చూస్తూండవల్సిందే తప్ప ఏంచేయాలో తోచి చావని స్థితి.

పటేలుకు మళ్ళీ పెళ్ళయింది. ఓ మోతుబరే ఇచ్చాడు! దానిపేరన ఉన్న బోలెదు ఆస్థి కూడా ఇచ్చాడు ఆ పోరికి! కాపురానికొచ్చాక నెల తిరగకుండానే అర్థమయింది. పటేలు ఊబ ఆంబోతని! ఊబ ఆంబోతంటే... అది ఎద ఆవును వదలదు. మరోకదాన్ని దాపుకు రానీయదు. ఇదే పుట్టింటి కెళ్ళినపుడు వాళ్ళ అమ్మతో చెప్పి మొత్తుకుంది. మొగుడ్ని కట్టారా మొద్దుని కట్టారా? అని నిగ్గతీసింది కూడా.

'చూద్దాం' అని ఓదార్చి పంపి అల్లుడ్ని పిలిపించుకొని సంగతి అడిగింది అత్త. దానికి పౌరుష పడిపోయిన పటేలు "చూత్తావా?" అన్నాడు గుడ్లెర్రజేసి. మామ ఏదో అనబోతే "ఛ" ఇందుకా పిలిచింది? అని లేచి వచ్చిపోయాడు. ఆ మయిన ఇంటికెళ్ళి 'ఇదటే నువ్వు మీ ఇంటికెళ్లి మీ అమ్మాలయ్యకు చెప్పేదీ' అని ఒళ్ళు హూనమయ్యేటట్లుగా కొట్టాడు. కిక్కురుమనలేదా పిల్ల పాపం. అన్నీ భరించింది. నేను ఆ పక్కనే గదా ఉండేది! సంగతి నాకు అర్థమయింది మొదట. ఆ తరవాత తరువాత ఆగింది! చెప్పింది విన్నది. ఓపికగా ఉంటూ వచ్చింది గుడ్లనీళ్ళు గక్కుకుంటూ.

ఒకవాడు పటేలు పొరుగూళ్ళో పంచాయితీచేసి బాగా తాగివచ్చాడు. కచ్చడం నుంచి లోనికొచ్చాక పక్క ఎక్కి ఏదేదో చేసాడట! అయినా భరించింది.

ఆ మర్నాడు నాతో చెప్పి ఏడ్చింది ఓదార్చాను! ఆ ఓదార్పదంలో నాలోకి జరిగింది! వయసోళ్ళే గదా! పైగా పొంకంగ ఉండిన పిల్ల నన్ను పరుసుకొని వుందాయ! దగ్గరికి తీసుకొని ముద్దెట్టిన. అన్నీ మరచి నాకు శరీరం

# మంచి-చెడు

# చాపాళివ కోటి

అప్పగించింది! ఇది తప్పని తెల్సినా ఆ పిల్లక్షోభ తగ్గుతుందని అట్లాగే గుట్టుగా నడుపుకొస్తున్న.

ఒకనాడు పటేలు తహసీల్‌దారుకు ఇంట్లో పార్టీ ఇచ్చిండు. అర్ధరాత్రి తహసీల్‌దారు ఈ పిల్ల పక్క దగ్గరికొచ్చిండు! ఇదేందని మగడ్ని లేపింది. ఫరవాలేదన్న ట్టుగ చూసి అటుదిరిగి పడుకుండట! దాంతో చిర్రెత్తిన ఆ పిల్ల కత్తిపీట పట్టుకొని ఎదురు తిరిగిందట. ఆ పెనుగులాటలో ఆడు పారిపోయిండు! ఈ ఖర్మంతా ఈ ఛండాలుడి మూంచే గదా! ఈడు పోతే అసలు దరిద్రమంతా పోతదని తెగబడి వచ్చి ఆ కత్తిపీటతోనే ఈడిని రెండేసింది. బోర్ల పడిపోయాడు. అట్లాగే వచ్చిండు.

అంతే...

తెల్లారి పోలీసులూ... హడావుడీ... ఊరి జనం పోగవడాలూ గట్టా జరిగింది. ఇందరు పోగయి కూడా ఆ పిల్ల చంపిదంటే ఎవ్వరూ నమ్మలేదు. పక్క ఇంట్ల ఉన్న నన్ను ఏవేవో కూపేలు తీసి పట్టుకున్నారు. అరెస్టు చేసారు! కేసు రాశారు!

సాక్ష్యాలు సరిగ్గా పలకలేదు. ఆ పిల్లనూ కోర్టుకు పిలిచారు! జడ్జిగారు అడిగాడు...

''ఇతనేనా నీ భర్తను చంపింది'

'కాదు...'

'మరి మీ నౌకరు ఇతనే అయి ఉంటాడంటు న్నాడు?'

'అది నాకెలా తెలుస్తుంది?' అంది.

'మరెవరు చంపారు? మీరూ అక్కడే ఉన్నారు గదా!

'ఉన్నాను. తహసీలుదారు ఉన్నాడా రాత్రి మా ఇంట్లో! అంచేత వేరే ఉన్నాను! ఏం జరిగిందో నాకు తెలీదు! నిద్రపోయాను' అంది తహసీలుదారు ను పిలిచారు.

ఆడు... టూర్‌లో వేరే ఊళ్ళో ఉన్నట్టు పక్కాగా సాక్ష్యం ఇప్పించాడు. దాంతో జడ్జిగారు గందర గోళంలో పడి ఏమనుకున్నాడో ఏమో నాకు మాత్రం మూడేళ్ళు కఠిన కారాగారశిక్ష వధించి చేతులు దులుపుకున్నాడు! దాన్ని పూర్తిచేసి వస్తున్నాను! అని ముగించాడు రాముడు.

'ఆ పిల్ల జైలుకొచ్చి నిన్ను చూసిందా?' అడిగాడు గంగులు.

'ఆ... నాల్గుసార్లు వచ్చింది! అవీ ఇవీ తినేవి కూడా తెచ్చిచ్చింది... మంచిగా పలకరించింది.

'అయితే ఊరెళ్లాక ఆ పిల్లను మనువాడతావా?' అడిగాడు గంగులు.

''మా ఇద్దరికీ ఆ భావన ఉంది! కానీ మేం పెళ్ళి చేసుకుంటే ఆ ఆస్తి రాదుగదా! పిల్ల లేచి పోయిందని చెప్పి నానా మాగీ చేసి దాయాదులు ఉన్నదంతా కాజేస్తారు అన్నాడు.

'మరి ఏం చేస్తావు?'

'మామూలుగా ఆ పిల్లతోనే ఉంటాను. పెళ్ళి మాత్రం చేసుకోను' అన్నాడు.

'అది తప్పు గదా!'

'తప్పే... కాని మంచిగా ఉండేందుకు మన సమాజం ఒప్పుకోదు గనుక. ఇంతకు మించి మార్గం లేదు అంటూండగా ఊరొచ్చింది. చలువపందిరికాడ ఎవరి దోవవైపు వాళ్ళు మళ్ళారు.

కాలిబాటంట నడుస్తున్నారు. అదిగో! ఊరు అను కుంటూ.

